క్లుప్తంగా

బాధిత కుటుంబానికి పరామర్శ



మాట్లాడుతున్న పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజు

చింతపల్లిరూరల్: మండలంలో అంజలి శని వారం పంచాయతీ జాజులపాలెం గ్రామం వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు సుర్ల అప్పారావు భార్య సుర్ల విజయ అనారోగ్యంతో మృతి చెందారు.ఈ విషయం తెలుసుకున్న పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వ రరాజు బాధిత కుటుంబాన్ని ఆదివారం కలిసి పరామర్శించారు. ప్రగాఢ సానుభూతి తెలిపి, అన్ని వేళలా అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. వైస్ ఎంపీపీ వెంగళరావు, సర్పంచ్ లోత పండయ్య, నాయకులు బెన్నలింగం, బెన్నిబాబు, పోతురాజు, కళ్యాణ్, భాస్కర్, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

పద్మారావుకు అభినందనలు



పద్మారావును సన్మానిస్తున్న అరకు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యలింగం, నేతలు

ముంచంగిపుట్టు: వైఎస్సార్‌సీపీ మండల నూతన అధ్యక్షుడిగా నియమితమైన పాంగి పద్మారావుకు అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి అరబీరు జగబంధు, సర్పంచులు, ఎంపీ టీసీలు, నేతలు ఆదివారం బంగారుమెట్ట పం చాయతీ కేంద్రంలో ఆదివారం జరిగిన కార్యక్ర మంలో ఘనంగా సన్మానించారు. పార్టీ పద్మరా వుకు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యలింగం సూచిం చారు. ఎంపీటీసీ కొండమ్మ, పార్టీ జిల్లా నేత సూర్యనారాయణ, బాబూరావు, రాంప్రసాద్, జగన్నాథం, తిరుపతి, ప్రసాద్, సింహాచలం తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ మాతృమూర్తి మృతికి సంతాపం



కాంతమ్మ (ఫైల్)

హుకుంపేట: మండలంలోని శోభకోట పం చాయతీ సంపంగిపుట్టులో ఎంపీపీ కూడా రాజుబాబు మాతృమూర్తి అయిన కూడా కాంతమ్మ (70) గత కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధ పడుతూ ఆదివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం గ్రామానికి చేరుకుని మృత దేహానికి నివాళులర్పించి కుటుంబాన్ని పరామ ర్శించారు. కాంతమ్మ గతంలో ఎంపీటీసీగా సేవలందించారు. అరుకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ, ఎంపీ అభ్యర్థి తనుజారాణితో పాటు ఎంపీటీసీలు, సర్పంచ్‌లు తదితరులు సం తాపం తెలిపారు.

క్షయపై అవగాహన అవసరం



సీలేరులో ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది

సీలేరు: ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సంద ర్భంగా సీలేరు పీహెచ్‌సీ నుంచి రామాలయం కూడలి వరకు పీహెచ్‌సీ వైద్య సిబ్బంది ఆది వారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సౌమ్య మాట్లాడుతూ క్షయ వ్యాధిపై అవగాహన అవసరమన్నారు. క్షయ నిర్మూలనకు అందరూ సహకరించాలని కోరారు. స్థానిక పీహెచ్‌సీలో క్షయ పరీక్షలు ఉచితంగా చేయించుకోవచ్చని, వ్యాధి నిర్ధా రణ అనంతరం మందులు ఉచితంగా పొందవ చ్చని, రోగులకు ప్రత్యేకమైన ఆహార భద్రత ఉంటుందన్నారు. ప్రజలను చైతన్యవంతంగా చేయడం అందరి బాధ్యత అన్నారు. ఎంపీటీసీ సభ్యుడు పి.సాంబమూర్తి, ఆరోగ్య విస్తరణా ధికారి జోజిబాబు,హెల్త్ అసిస్టెంట్ సత్యనారా యణ, ఆరోగ్య కార్యకర్తలు కుమారి ,దేవి, ఆశా కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష్మీనారాయణస్వామికి ప్రత్యేక పూజలు

మాడుగుల రూరల్: ఎం. కోడూరులో లక్ష్మీ నారాయణ స్వామివారి కల్యాణోత్సవాల్లో భాగంగా ఆదివారం తాచేరు నది ఒడ్డున చక్రస్నానం, నాగవల్లి సంబరాలు నిర్వహిం చారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఉత్సవాలు సోమవారంతో ముగిస్తున్నాయని ఆలయ కమిటీ ప్రతినిధులు పేర్కొన్నారు.

కల సాకారమైన వేళ

- వైఎస్సార్‌సీపీ పాలనలో కిలగాడ పీహెచ్‌సీకి మోక్షం
- అన్ని వేళల్లో వైద్య సేవలు
- గిరిజనుల హర్షం



పీహెచ్‌సీలో వైద్య సేవలు అందిస్తున్న వైద్యాధికారి రమేష్



కిలగాడ నూతన పీహెచ్‌సీ భవనం

ముంచంగిపుట్టు: ఎన్నో ఏళ్లగా కిలగాడ పీహెచ్‌సీకి భవన సమస్యతో వైద్య సిబ్బంది, రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతూ వచ్చారు. పీహెచ్‌సీకి భవనం లేక నిత్యం అవస్థలు పడ్డారు. గత టీడీపీ ప్రభుత్వ హయంలో పాలకులకు స్థానికులు, సిబ్బంది పలు మార్లు సమస్యను విన్నవించినా ఫలితం లేకుండా పోయింది. నాడు టీడీపీ ప్రజాప్రతినిధులు హామీల తోనే కాలయాపన చేస్తూ ప్రజలను మోసం చేస్తూ వచ్చారు. కానీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రజా వైద్యానికి పెద్దపీట వేశారు. ప్రభుత్వ ఏరియా ఆస్పత్రులు, పీహెచ్‌సీ, సీహెచ్ సీలు జీవం పోశారు. ఫలితంగా సర్కారు ఆస్పత్రు లకు మోక్షం కలిగింది. ఇందులో భాగంగా ఏజెన్సీలోని అన్ని సీహెచ్‌సీ, పీహెచ్‌సీల అభివృద్ధికి కోట్లాది రూపాయలను మంజూరు చేశారు. ఇం దులో భాగంగా కిలగాడ పీహెచ్‌సీ పరిధిలోని గిరిజ నులకు భవన, వైద్య సేవల సమస్యలు తీరాయి.

నాడు టీడీపీ పాలకుల నిర్లక్ష్యం.. గిరిజనులకు అందని వైద్యం

కిలగాడ పీహెచ్‌సీకి భవనం లేక వైద్యాధికారులు, వైద్య సిబ్బంది అవస్థలు పడుతూ విధులు నిర్వ హించేవారు. సబ్ సెంటర్ భవనానే పీహెచ్‌సీ నిర్వ హణకు వినియోగించేవారు. రోగులు అధికంగా వచ్చేవారు...టీడీపీ ప్రభుత్వం అరకొర సాయం వల్ల సదుపాయాలు, మందులు అంతంతమాత్రం గా ఉండేవి...గత్యంతరం లేక వైద్యం అందక రోగులు ప్రైవేట్ వైద్యానికి వెళ్లే వారు. ప్రాణాలను కాపాడుకునేందుకు అప్పులు చేసి మైదాన ప్రాం తాల్లో ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయించేవారు. పేదలు 8కిలోమీటర్ల దూరంలో ఉన్న మండల కేం ద్రంలోని ఆస్పత్రికి వెళ్లేవారు..నాడు టీడీపీ పాల కుల నిర్లక్ష్యం..గిరిజనుల పాలిట శాపంగా మారిం ది. అంబులెన్స్ సేవలు లేక గ్రామాల్లో రోగులకు సకాలంలో వైద్యం అందక అమాయక గిరిజనులు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు అనేకం.. ఈ పరిస్థితులకు చరమగీతం పాడేందుకు ముఖ్యమం త్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజావైద్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. గ్రామాల్లోని పేదలకు కూడా కార్పొరేట్ వైద్యం అందించేందుకు కోట్లాది రూపా యలు వెచ్చించింది. ఆరోగ్యశ్రీ పథకంతో పాటు జగ నన్న ఆరోగ్య సురక్షతో పాటు ఫ్యామిలీ డాక్టర్ సేవ లను అందుబాటులోకి తీసుకొచ్చారు. నేడు వైఎ స్సార్‌సీపీ ప్రభుత్వ పాలనలో ప్రతీ పేదల చెంతకే వైద్యం అందుతోంది.

తొమ్మిది గ్రామ సచివాలయాల పరిధిలో అందుతున్న వైద్య సేవలు

కిలగాడ పీహెచ్‌సీ నిర్మాణానికి కోటి రూపాయలను ప్రభుత్వం మంజూరు చేసింది. దీంతో వేగవంతం గా సీహెచ్‌సీ నిర్మాణం పూర్తి అయింది.ఈ పీహెచ్‌సీ పరిధిలో కిలగాడ, బంగారుమెట్ట, దార్రెల, పెద గూడ, ఏనుగురాయి, కర్రిముఖీపుట్టు, వనభసింగి, జర్రెల గ్రామ సచివాలయాలకు చెందిన 156 గ్రామాలకు చెందిన 3125 మందికి గిరిజనులకు వైద్య సేవలు, భవన సమస్య తీరింది. పీహెచ్‌సీలో ఇద్దరు వైద్యాధికారులు, 15 మంది వైద్య సిబ్బం ది, 35 మంది ఫీల్డ్ వైద్య సిబ్బంది విధులు నిర్వ హిస్తున్నారు. పీహెచ్‌సీ భవనం అందుబాటులోకి రావడం వైద్య సిబ్బందికి, రోగులకు భవన సమస్య తీరడం వల్ల ఆ పీహెచ్‌సీ పరిధిలోని గిరిజ నులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.అన్ని రకాల వైద్య సేవలు పీహెచ్‌సీలోనే రోగులకు అందుతు న్నాయి. రోజువారీ ఓపీ పెరుగుతోందని సిబ్బంది చెబుతున్నారు. స్థానికులతో పాటు పరిసర గ్రామాల నుంచి రోగులు వస్తున్నట్టు చెబు తున్నారు. అన్ని రకాల వైద్య పరీక్షలు అందుబా టులో ఉన్నాయని, 24గంటలు సేవలందుతు న్నాయని స్థానికులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. దశాబ్దాల నాటి పీహెచ్‌సీ కలను సాకారం చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి గిరిజనులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు.



రక్త పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

చెంతకే వైద్యం



కిలగాడ పీహెచ్‌సీ భవన సమస్య కోసం ఎన్నో సంవత్స రాలుగా పోరాటం చేశాం.గత టీడీపీ ప్రభుత్వంలో పాల కులు హామీలతోనే కాలం గడిపేశారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయంలో పీహెచ్‌సీకి భవన సమస్య తీరింది.కిలగాడ నుంచి ముంచంగిపుట్టుకు గతం లో రోగులను తీసుకొని వచ్చే వాళ్లం. ఇప్పుడే అన్ని వైద్య సేవలు కిలగాడ పీహెచ్‌సీలోనే అందుతున్నా యి.చాలా సంతోషంగా ఉంది.

– వి.హరి, గిరిజనుడు, కిలగాడ గ్రామం

మెరుగైన వైద్య సేవలు



పీహెచ్‌సీ భవనం పూర్తి అవ్వ డంతో భవన సమస్య తీరింది. రోజుకు 100 మందికిపై ఓపీ చూస్తున్నాము.30 వేల మంది గిరిజనులు ఈ పీహెచ్‌సీ మీద ఆధారపడి వైద్య సేవలు పొందుతున్నారు.గత కొన్ని సంవత్సరాలుగా సబ్ సెంటర్ భవనంలో పీహెచ్‌సీ నిర్వహణ జరు గుతూ వచ్చింది. పూర్తిస్థాయి సిబ్బందితో గిరిజను లకు మెరుగైన వైద్యం అందిస్తున్నాం.

– ఎస్.రమేష్, వైద్యాధికారి, కిలగాడ పీహెచ్‌సీ, ముంచంగిపుట్టు

నేడు వారపు సంత

అనంతగిరి: మండల కేంద్రంలోని వైఎస్సార్‌కాలనీ వద్ద సోమవారం వారపు సంత జరుగుతుంది. గిరి జనులు అటవీ ఉత్పత్తులు తీసుకువచ్చి విక్రయి స్తారు. ప్రస్తుతం చింతపండు, కొండచీపుళ్ల సీజన్ ప్రారంభం కావడంతో గిరిజనులు పెద్ద ఎత్తున ఉత్పత్తులను తీసుకొస్తారు. కొండచీపురు కట్ట రూ.60 నుంచి 70 వరకు ధర పలుకుతుంది. చింత పండు కేజీ రూ.40 వరకు ధర ఉంది. మైదాన ప్రాం తాల వ్యాపారులు కూరగాయాలను తీసుకువచ్చి సంతలో అమ్మకాలు చేస్తారు.

400 మందికి వైద్య పరీక్షలు



రోగులకు వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ వెంకట రామారావు

రంపచోడవరం: రంపచోడవరంలోని రామకృష్ణ మిషన్ గిరిజన సంచార వైద్యశాలలో ఆదివారం ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. వైద్య శిబిరం లో ప్రముఖ వైద్యుడు గోలి వెంకటరామారావు, కస్తూరి సుబ్రహ్మణ్యం, శ్రీకృష్ణ పాతూరి, టీవీ సుబ్బారావు, దాసరి ఉమామహేష్, ఎస్.సంపత్‌కు మార్‌లు సుమారు 400 మంది రోగులకు వైద్య సేవలు అందించారు. రామకృష్ణ మిషన్ కార్యదర్శి స్వామి పరిజ్ఞేయనందజీ మహారాజ్, మిషన్ మేనే జర్ రఘునందమహారాజ్, వేదవిద్యానంద, స్వామి సేవ్యనందామహారాజ్‌లు వైద్య సేవలను పరిశీలించారు. అవసరమైన 95 మందికి రక్తపరీ క్షలు చేశారు. 72 మందికి కంటి పరీక్షలు చేశారు. అవసరమైన వారికి 24 కళ్లద్దాలు పంపిణీ చేశారు. ఆరుగురికి కంటి ఆపరేషన్ నిమిత్తం వేమగిరి ఆస్పత్రి తరలించారు. క్యాంప్ కో–ఆర్డినేటర్ కాను మోను శ్రీనివాస్, వలంటీర్లు ఎల్.జీ.బి.భగీరథ రాజు, ఉదయ్‌కిరణ్, మంగిరెడ్డి, వెంకట సూర్యచం ద్ర, వెంకటలక్ష్మి తదితరులు రోగులకు అన్నదానం , సహాయం అందజేశారు.

అగ్ని ప్రమాద బాధిత కుటుంబానికి సాయం



సాయమందిస్తున్న వైఎస్సార్‌సీపీ నేతలు



బియ్యం,కూరగాయలు పంపిణీ చేస్తున్న తహసీల్దార్ రాజేశ్వరరావు, డీటీ సత్యనారాయణ

కొయ్యూరు: ఇటీవల మండల కేంద్రంలోని జరి గిన అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధి తురాలు గారా సూర్యకాంతం కుటుంబానికి తహసీల్దార్ డి.రాజేశ్వరరావు ఆదివారం కూరగా యలు ,బియ్యం, నగదును అందించారు. ఆయన మాట్లాడుతూ మానవత్వంతో సాయం చేశామన్నారు. దీనిపై నివేదికను కలెక్టర్‌కు పం పామన్నారు. త్వరలో ప్రభుత్వం నుంచి సాయం అందుతుందున్నారు. ఆర్ఎస్ డీటీ దుమంతి సత్యనారాయణ మాట్లాడుతూ తమ వంతు సాయం చేస్తామన్నారు. వీఆర్‌వో పండయ్య, ఎం రమేష్, షాలీమ్, వీఆర్ఏ ప్రకాశ్ పాల్గొన్నారు. అగ్ని ప్రమాద బాధితురాలు సూర్యకాంతం కుటుంబానికి ఎంపీటీసీ సభ్యుడు కె.మల్లికార్జు న్, నేతలు సురబోయిన సత్యారావు, నరసిం హమూర్తి, లాలం శేఖర్, సాలిపిరెడ్డి రమణ, గాదే రాజు,పూజారి మోహన్ తదితరులు సాయమం దించారు.

నాణ్యతతో రహదారి పనులు



రోడ్డు పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ బేసు

హుకుంపేట: ఆంధ్రా–ఒడిశా సరిహద్దు ప్రధాన రహదారిలో కామయ్యపేట నుంచి అల్లంపుట్టు వరకు నిర్మిస్తున్న రోడ్డు పనులను తీగలవలస సర్పంచ్ పాంగి బేసు ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలతో పనులు చేస్తున్నామని, త్వరలో పనులు పూర్తి కానున్నాయన్నారు. ఈ రహదారి నిర్మాణానికి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం రూ.1.10కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిందన్నారు. సీఎం జగనన్న పాలనలో ఏజెన్సీలో ప్రతి గ్రామం అభివృద్ధి చెందిందన్నారు. వార్డు సభ్యులు శంకర్‌రావు, కోటిబాబు పాల్గొన్నారు.

అపూర్వ కలయిక

కూనవరం: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లకు చెందిన పూర్వ విద్యార్థులు 35 ఏళ్ల అనం తరం ఆదివారం కలుసుకుని గత స్మృతులను నెమరు వేసుకున్నారు. పాఠశాలలో 1988–89లో పదో తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఈ సందర్భంగా కలుసుకున్నారు. ముందుగా వారు కూనవరంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాలను సందర్శించి తాము విద్యనభ్యసించిన పాఠశాల ఆనాటి పరిస్థితులను, ప్రస్తుత తీరు తెన్నులను గుర్తు చేసుకున్నారు. ఆనాటి ఉపాధ్యా యులు, సహ విద్యార్థులతో గడిపిన రోజులను ఒకరికి ఒకరు చెప్పుకుని ముచ్చటించుకున్నారు. అనంతరం పూర్వ విద్యార్థులంతా కలసి చిం తూరు మండలంలోని పొల్లూరు జలపాతం, ఫోర్‌బై జలాశయంతో పాటు పుష్ప సినిమా షూటింగ్ ప్రదేశాలను తిలకించి ఆనందంగా గడి పారు. పూర్వ విద్యార్థులు శ్రీనివాసరావు, హరిప్ర సాద్, శ్రీను, నాగబాబు, శ్రీదేవి, కుమారి, పద్మ, మాధవి, మురళి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.



ఫోర్‌బై జలాశయం వద్ద పూర్వ విద్యార్థులు

గాయపడిన వ్యక్తికి శస్త్రచికిత్స

రంపచోడవరం: తాటిచెట్టుపై నుంచి పడి తుంటి ఎముక విరిగిన యువకుడికి రంపచోడవరం ఏరియా ఆస్పత్రిలో శనివారం సాయం త్రం డాక్టర్ సుధాకర్ ఆపరేషన్ చేశారు.అడ్డతీగల మండలం భీమ వరం గ్రామానికి చెందిన పండురెడ్డి (35) తాటి చెట్టుపై నుంచి జారి పడిపోవడంతో తీవ్ర గాయాలు తగిలిలాయి. దీంతో బంధువులు అం బులెన్స్ సహాయంతో రంపచోడవరం ఏరియా ఆస్పత్రికి తరలించారు. దీంతో డాక్టర. సుధాకర్ పర్యవేక్షణలో తుంటి ఎముక విరిగినట్లు నిర్ధారణ చేశారు. తుంటిఎముకకు సర్జరీ చేశారు. ప్రస్తుతం రోగి కోలు కున్నట్లు డాక్టర్ సుధాకర్ తెలిపారు. క్లిష్టమైన మేజర్ ఆపరేషన్‌లను సైతం రంపచోడవరం ఏరియా ఆస్పత్రి నిర్వహించడం ద్వారా మెరు గైన వైద్యం అందిస్తున్నట్టు తెలిపారు.

ఆస్పత్రిలో కోలుకుంటున్న పండురెడ్డి



ఘనంగా పోలిపల్లెమ్మ జాతర

తుమ్మపాల: మండలంలోని రేబాక గ్రామం శ్రీ పోలిపల్లెమ్మ తల్లి జాతర మహోత్సవంతోపాటు ఆదివారం అమ్మవారి ఆలయ వార్షికోత్సవం ఘనం గా జరిగింది. అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

శ్రీ పోలిపల్లెమ్మ యువజన సేవా సంఘం ఆధ్వ ర్యంలో భారీ అన్నసమారాధన జరిపారు. సాయం త్రం చిన్నపిల్లలకు సైకిల్ పోటీలు నిర్వహించి, గెలు పొందిన చిన్నారులకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో మహిళలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పామ్ సండే



మట్టలతో ఊరేగింపు నిర్వహిస్తున్న క్రైస్తవులు



ఈత మట్టలతో చర్చిలో ప్రార్థనలకు వచ్చిన క్రైస్తవులు



రాజవొమ్మంగిలో మట్టలతో ఊరేగింపు నిర్వహిస్తున్న క్రైస్తువులు

హుకుంపేట: పామ్ సండే వేడుకను జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. గుడ్ ఫ్రైడేకు ముందు వచ్చే ఆదివారం ఈ పండుగను జరుపుకొంటారు. స్థానిక బెతెస్తా ప్రార్థన మందిరం నుంచి మట్టలతో క్రైస్తవులు ర్యాలీ నిర్వహించారు. పాస్టర్ సాల్మన్‌రాజు మాట్లాడుతూ క్రీస్తు బోధనలు మానవాళికి అనుసర ణీయమన్నారు. ఏసుక్రీస్తు బోధించిన శాంతి, సోదర భావం, ఐకమత్యం తదితర బోధనలను అందరూ పాటించాలని కోరారు. పాస్టర్ జేమ్స్, ఎస్తేరు, సం ఘం సభ్యులు రాజరావు, మోహన్, చార్లెస్ తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: మట్టల ఆదివారం సందర్భంగా చర్చీల్లో భక్తిశ్రద్ధలతో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈతమట్టలతో క్రైస్తువులు గ్రామంలో ఊరేగింపుగా వెళ్లి చర్చీల్లో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. జీకే పాడు లూథరన్ చర్చ్‌లో టీఎఫ్‌టీ హాస్టల్ చిన్నారులు, క్రైస్తవ గీతాలను ఆలపించారు. ఫాదర్ ఏలియా గారిదేవిపేట చర్చ్‌లో, ఫాదర్ నవీన్ ప్రత్యేక ప్రార్థనలు చేసి ఆశీ ర్వాదాలు అందజేశారు.

రాజవొమ్మంగి: స్థానిక బేతేలు చర్చ్‌లో మట్టల ఆదివారం పండుగ ఘనంగా జరిగింది. పాస్టర్ ఇస్రాయేలు ఆధ్వర్యంలో పామ్ సండే (మట్టల ఆది వారం) విశిష్టతను వివరించారు. స్థానిక ఆంధ్రా ఎవంజలెస్ లూథరన్ చర్చ్‌తో పాటు పలు చర్చీల్లో మట్టల పండుగను ఘనంగా జరుపుకొన్నారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు.

ప్రజా సంక్షేమం వైఎస్సార్‌సీపీతోనే సాధ్యం



బల్లుగూడ గిరిజనులతో మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షుడు పద్మారావు



బంగారుమెట్టలో గ్రామస్తులతో మాట్లాడుతున్న అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం

ముంచంగిపుట్టు: మండలంలోని బంగారుమెట్ట పం చాయతీ కేంద్రంలో ఆదివారం నిర్వహించిన ప్రచార కార్యక్రమంలో అరకు ఎమ్మెల్యే అభ్యర్థి రేగం మత్స్యలింగం పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో చేపట్టిన అభివృద్ధి పనులు, అందించిన సంక్షేమ పథకాలపై విస్తృత అవగాహన కల్పించారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. మండలం లో గల బాబుశాల పంచాయతీ బల్లుగూడ గ్రామం లో మండల పార్టీ అధ్యక్షుడు పాంగి పద్మారావు, నేతలు పర్యటించారు

ప్రభుత్వ చేస్తున్న అభివృద్ధిపై అవగాహన కల్పిం చారు. జగనన్నను ముఖ్యమంత్రిని మళ్లీ చేయాల ని, ప్రతి ఒక్కరూ వైఎస్సార్‌సీపీకే ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షులు పాంగి పద్మరావు మాట్లాడుతూ జగ నన్న సుపరిపాలనలో అన్ని రంగాల్లో రాష్ట్రం అభివృ ద్ధి పథంలో దూసుకు పోతుందన్నారు. రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి తనూజరాణి, ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యలింగం ను గెలిపించాలని కోరారు. సర్పంచ్ బం గారమ్మ, ఎంపీటీసీ పార్వతమ్మ, జేసీఎస్ జిల్లా కో–ఆర్డినేటర్ జగబంధు, కన్వీనర్ కొండలరావు, నేతలు బాబురావు, అప్పారావు, పిత్ బాష్, సాధురాం, కృష్ణారావు, వెంకటరావు, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



హుకుంపేట మండలం అమనగిరిలో గిరిజనులతో నాయకులు

హుకుంపేట: మండలంలోని పట్టం పంచాయతీ అమనగిరి, బూరువలస, నడుమువీధి, పనస పుట్టు, కుమ్మరిపుట్టు గ్రామాల్లో మండల పార్టీ అధ్య క్షుడు గెమ్మెలి కొండబాబు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి కె.రామకృష్ణ ఆధ్వర్యంలో మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమంలో భాగంగా ఇంటిం టికి వెళ్లి జగనన్న ప్రభుత్వం అమలుచేస్తున్న సం క్షేమ పథకాలు, గ్రామాల్లో చేసిన అభివృద్ధి పను లను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రానున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించి, జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. నాయ కులు రాజారావు, కాకరి వెంకటరావు, కోరాబు వెంకట్, కామరాజు, రామచంద్రపడాల్ తదిత రులు పాల్గొన్నారు.



సల్లాయిలో స్థానికులతో జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య,నేతలు

చింతపల్లిరూరల్: మండలంలో కొమ్మంగి పం చాయతీ సల్లాయి గ్రామంలో మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని జెడ్పీటీసీ పోతురాజు బాలయ్య ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల అభ్యున్నతి కోసం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అనేక సం క్షేమ పథకాలను అమలుచేశారన్నారు. రానున్న ఎన్ని కల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి అరకు ఎంపీ అభ్యర్థి తనూజారాణి, పాడేరు ఎమ్మెల్యే అభ్యర్థి మత్స్యరాస విశ్వేశ్వరరాజును అధిక మెజార్టీతో గెలిపించాలని గ్రామస్తులను కోరారు. జగనన్ననే మళ్లీ ముఖ్యమం త్రిగా గెలుపించుకుందామని పిలుపునిచ్చారు. మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాంగి అప్పన్న, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు వంతల రాజారావు ,నాయకులు కృష్ణారావు, గంగన్నపడాల్, రసూల్ నాయుడు శ్రీరాములు పాల్గొన్నారు.

అధిష్టానం ఆదేశిస్తే పోటీచేస్తా



మాట్లాడుతున్న బీజేపీ రాష్ట్ర గిరిజన మహిళ ఉపాధ్యక్షురాలు సత్యనారాయణమ్మ

గంగవరం: బీజేపీ అధిష్టానం ఆదేశిస్తే రంపచోడ వరం అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తానని బీజేపీ రాష్ట్ర గిరిజన మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు కుం జం వీరవెంకట సత్యనారాయణమ్మ అన్నారు. ఆమె గంగవరంలో విలేకరులతో మాట్లాడుతూ తనకు కేటాయించాల్సిన అభ్యర్థిత్వం టీడీపీ, జనసేన పొత్తుల కారణంగా తనకు దక్కకుండా పోయిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ బలోపేతానికి ఎంతో కృషి చేశానన్నారు. తనకు రంపచోడవరం అసెంబ్లీ అభ్యర్థిగా బీజేపీ సీటు తనకు కేటాయిస్తే పోటీకి సిద్ధంగా ఉన్నానన్నారు.

ఘనంగా దేవీ పెద్దింటమ్మ ఉత్సవాలు

రోలుగుంట: కుసుర్లపూడిలో దేవీపెద్దింటమ్మ ఉత్సవాలు ఆదివారం ఘనంగా నిర్వహిం చారు. అమ్మవారిని భక్తులు దర్శించుకుని పూజలు చేశారు. దేవ దాయ శాఖ జిల్లా అధి కారి సుధారాణి, ఈవో కిరణ్మయి, తదితరులు అమ్మవారిని దర్శించు కున్నారు. మధ్యాహ్నం ఆలయం వద్ద అన్నస మారాధన ఏర్పాటు చేశారు.